క్లుప్తంగా

నేడు సీడీసీ పాలక మండలి ప్రమాణం

ఉయ్యూరు: చెరకు అభివృద్ధి మండలి పాలక వర్గం(సీడీసీ) గురువారం ప్రమాణం చేయనుంది. చైర్మన్‌గా రాజులపాటి రామ చంద్రరావు, సభ్యులుగా వీర్ల శ్రీనివాసరావు, కస్తూరి సాంబశివరావులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కంకిపాడు మండలం దావులూరు టోల్‌గేట్ వద్ద నుంచి ఉయ్యూరు ప్రధాన సెంటరు వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన సెంటర్‌లో బహిరంగ సభలో నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం చేస్తారు. కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కై లే అనిల్‌కుమార్, పార్టీ శ్రేణులు పాల్గొంటారు.

వీరవల్లిలో సినిమా షూటింగ్

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలో బుధవారం సినిమా షూటింగ్‌తో సందడి ఏర్పడింది. గ్రామంలోని లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గుడి, ఎన్టీఆర్ సెంటర్ వద్ద పలు సన్నివేశాలను చిత్రీకరించారు. అంతకముందు జంక్షన్‌లోని వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలోనూ షూటింగ్ నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన నూతన దర్శకుడు వై.పార్థసారథి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 'రచ్చ బండ' పేరుతో నూతన చిత్రాన్ని రూపొందిస్తున్నామని, పూర్తి గ్రామీణ వాతావరణం నేపథ్యంలో చిత్ర కథాంశం ఉంటుందని చెప్పారు.

25న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

గన్నవరం: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 25న అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసును నడపనున్నట్లు డీఎం పి.శివాజీ బుధవారం తెలిపారు. గన్నవరం నుంచి 25న సాయంత్రం 5 గంటలకు బస్సు బయలుదేరి 26వ తేదీ ఉదయం శ్రీకాళహస్తి, మధ్యాహ్నం కాణిపాకం, సాయంత్రం శ్రీపురం ఆలయ దర్శనం అనంతరం రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 27న గిరి ప్రదక్షిణ, ఆలయ దర్శనం తర్వాత మధ్యాహ్నం బస్సు బయలుదేరి 28వ తేదీ ఉదయం 10 గంటలకు గన్నవరం చేరుకుంటుందన్నారు. టికెట్ ధర రూ.3 వేలుగా నిర్ణయించామన్నారు.

ఎంఈఓ-1బాధ్యతల స్వీకరణ

గన్నవరం: మండల విద్యాశాఖ అధికారి–1గా కొండా రవికుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ అర్బన్‌లో పని చేస్తున్న రవికుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీపీ అనగాని రవి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, ఎంపీడీఓ ఈ.సత్యకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఈఓ–2 కమల, సీఆర్పీలు పాల్గొన్నారు.

పోటీలతో సృజనాత్మకత

గన్నవరంరూరల్: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని చిన అవుటపల్లి డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంపీ రామోజీరావు అన్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ పీడియాట్రిక్ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ ఆధ్వర్యాన చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, వక్తృత్వ పోటీల విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. హెచ్‌ఓడీ డాక్టర్ కె.రవిచంద్రశేఖర్, డాక్టర్లు కె.శ్రీకాంత్, కెజెఎస్ మృదుల, కె.హర్షితరెడ్డి, ఏఓ వై.మధుసూదనరావు పాల్గొన్నారు.


రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమం

- కొనసాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు
- సచివాలయాల్లో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డుల ఆవిష్కరణ

పెనమలూరు: రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంగెపు శ్రీనివాసరావు అన్నారు. పెనమలూరు సచివాలయం -2లో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. సచివాలయ వ్యవస్థతో లబ్ధిదారులకు నేరుగా పథకాలు అందిస్తున్నామన్నారు. జగన్ సీఎంగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏటలోయ శివశంకర్‌రావు, ఈఓపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, సర్పంచ్ లింగాల భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు మాదు శ్రీనివాసరావు, కంచర్ల సుధీర్, మరీదు నగేష్, మరీదు నరేష్‌బాబు, మాణిక్యాలరావు, తెన్నేటి ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం

కంకిపాడు: జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీ బాబు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండలంలోని కుందేరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా స్థూపం నిర్మించి పార్టీ జెండాను ఎగురవేశారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీని అధికారంలోకి తెచ్చుకునేందుకు ప్రజలు సంసిద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కలకోట రాధికారెడ్డి, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి బిందుమాధవి, సర్పంచ్ బాయిరెడ్డి నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, సొసైటీ చైర్మన్ ఆకుల రంగారావు, నాయకులు కలకోట ప్రసాద్‌రెడ్డి, తాతినేని పండు, పంచాయతీ పాలకవర్గ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



పెనమలూరు సచివాలయంలో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన అధికారులు

ప్రజాసంక్షేమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి



కుందేరులో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

గన్నవరం: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి పిలుపునిచ్చారు. స్థానిక ఎస్సీ కాలనీలోని గ్రామసచివాలయం–4లో బుధవారం సర్పంచ్ నిడమర్తి సౌజన్య అధ్యక్షతన పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఏఎంసీ చైర్మన్, సర్పంచ్‌తో పాటు జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ చైర్మన్ మన్నే సుందరరావు ఆవిష్కరించారు. అనంతరం మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్ ఎగురవేశారు. క్రిస్టియన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, ఎంపీటీసీ సభ్యులు తిరివీధి రవి, మాజీ ఎంపీటీసీ సర్నాల ఆంజనేయులు, నాయకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్‌కెఎంఎంఏ కలాం, కుర్రాటి అరుణ కుమారి పాల్గొన్నారు.



శేరినరసన్నపాలెంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



గన్నవరంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పేద ప్రజల జీవన స్థితిగతులు మార్చటమే ఆసలైన అభివృద్ధిగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని జేసీఎస్ మండల అధ్యక్షుడు ఆవిర్నేని శేషగిరిరావు అన్నారు. బాపులపాడు మండలం శేరినరసన్నపాలెంలోని గ్రామ సచివాలయం ప్రాంగణంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ అడపా అంజిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. తొలుత గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన వెంకటేశ్వరమ్మ, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడకల వీర్రాజు, మాజీ సర్పంచ్ మాయర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

ఉయ్యూరు: ప్రజల బంగారు భవితకు జగనన్నే మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని 11 వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. చైర్మన్ వల్లభనేని నాని, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి సచివాలయాన్ని సందర్శించి, సంక్షేమ బోర్డు ఆవిష్కరించారు. కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసాబేగం, పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, కౌన్సిలర్లు గోన మదన్, బేగ్, గుంజా సుధాకర్, నాయకులు దారం ప్రసాద్, కొక్కిలిగడ్డ ప్రదీప్, వణుకూరు సురేష్ పాల్గొన్నారు. కడవకొల్లు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ దాసే రవి, సర్పంచ్ మంగినేని సుధారాణి, పీఏసీఎస్ చైర్మన్ జొన్నలగడ్డ నరేష్‌బాబు, నాయకులు రామచంద్రయ్య, కుక్కల సుబ్బారావు పాల్గొన్నారు.



ఉయ్యూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ తదితరులు

'కామినేని'లో సంతానోత్పత్తి చికిత్స కేంద్రం పరిశీలన



పెనమలూరు: కామినేని ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సంతానోత్పత్తి చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి జి.గీతాబాయ్ బుధవారం పరిశీలించారు. పోరంకి కామినేనిలో ఏఆర్టీ చట్ట పరిధిలో సంతానోత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబంధించి మానవ వనరులు, యంత్ర సామగ్రి, సాంకేతిక పరమైన పరికరాలను ఆమె పరిశీంచారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సేవల ధరల పట్టిక, రికార్డులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీఎంహెచ్‌ఓ గీతాబాయ్ సూచించారు. జిల్లాలో అన్ని ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు, లేబొరేటరీలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. వైద్యులు అనురాధ, వినీల్, కల్యాణి, శ్రావణి, కన్సల్‌టెంట్ మస్తానమ్మ, ఎడ్యుకేటలర్ రాజేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌ఓబీ భూ సేకరణ పనుల వేగవంతం

ఉంగుటూరు: తేలప్రోలు – బందారుగూడెం ఆర్‌అండ్‌బీ రహదారిలో రైల్వే ట్రాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం భూ సేకరణ పనులు అధికారులు వేగవంతం చేశారు. రైల్వే గేటు నుంచి జాతీయ రహదారి వైపు 300 మీటర్లు, బందారుగూడెం వైపు 600 మీటర్లు ఆర్‌ఓబీ నిర్మాణం కోసం ప్రస్తుత రహదారి నుంచి 30 మీటర్లు, జాతీయ రహదారి సర్వీసు రోడ్డు నుంచి 30 మీటర్లు స్థల సేకరణ చేపడుతున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈఈ శ్రీహరి తెలిపారు. ఈ క్రమంలో బుధవారం తేలప్రోలులో స్థల సేకరణలో భాగంగా నిర్మాణాల విలువలను అంచనాలు వేసేందుకు కొలతలు సేకరించారు. త్వరితగతిన భూసేకరణ చేసి ఆర్‌ఓబీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ బాపులపాడు ఏఈఈ ఎం.అరవింద్, సిబ్బంది పాల్గొన్నారు. దీంతో రైల్వే గేటు కష్టాలు తీరతాయని వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో బుధవారం ఆర్బీకేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సచివాలయ కన్వీనర్ పరిమి సింధు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శీలం రంగారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మి మోసపోకుండా రైతులు తాము పండించిన పంటను నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొప్పన కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్, వీఏఏలు కిరణ్మయి, ప్రసన్న పాల్గొన్నారు.

ఈ – క్రాప్ ఆధారంగా ధాన్యం కొనుగోలు

నున్న(విజయవాడరూరల్): ఈ క్రాప్ నమోదు ఆధారంగా ధాన్యం కొనుగోలు చేస్తామని విజయవాడ రూరల్ ఏఓ బి.రంగనాథ్‌బాబు అన్నారు. నున్న గ్రామంలో 850 మంది రైతులకు ఈ క్రాప్ నమోదు ఫిజికల్ ఎక్‌నాలెడ్జమెంట్స్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఎక్‌నాలెడ్జమెంట్స్ తీసుకోని వారు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి ఎక్‌నాలెడ్జమెంట్స్ తీసుకోవాలని ఏఓ సూచించారు. ధాన్యం విక్రయించే రైతులకు ట్రాన్స్‌పోర్ట్, హమాలీ చార్జీలు, గోనె సంచులు కూడా ప్రభుత్వమే అందిస్తోందన్నారు. నున్న గ్రామానికి 750 గోనె సంచులు వచ్చాయని ఏఓ తెలిపారు.

దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

కంకిపాడు: దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. కంకిపాడు పట్టణంలోని భవిత కేంద్రంలోని పలువురు దివ్యాంగ చిన్నారులకు ట్యాబ్‌లు బుధవారం పంపిణీ చేశారు. బాకీబాబు మాట్లాడుతూ దివ్యాంగులను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కంకిపాటి పద్మావతి, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం జీబీకే సుధారాణి, ఐఈ రీసోర్సుపర్సన్లు ఎం.దీప్తి, పీవీడీ నాగేశ్వరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ సహకారం

గన్నవరం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మండల పరిషత్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీపీ అనగాని రవి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరిపారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్లలో మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లు నిర్మాణం చేశామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులకు నిధులు కేటాయించామన్నారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అవసరమైన సదుపాయలను కల్పిస్తున్నామన్నారు. చిన్నఆవుటపల్లి జగనన్న లే అవుట్‌కు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ గృహ నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న రహదారి సమస్యలను ఎమ్మెల్యే వంశీమోహన్ పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, ఎంపీడీఓ ఈ.సత్యకుమార్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవి

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు

పెనమలూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కనక మహాలక్ష్మి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పెనమలూరు గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. శాఖ గ్రంథాలయ అధికారి పి.హరీషా, డాక్టర్ రాజా, విద్యా శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వణుకూరులో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి భారతి విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు.

గన్నవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ప్రథమశ్రేణి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. తొలుత పుస్తక ప్రదర్శనను గ్రామ సర్పంచి నిడమర్తి సౌజన్య ప్రారంభించారు. గ్రంథాలయ కమిటీ చైర్మన్ నర్రా సీతారామారావు, సభ్యులు చిమట రామారావు, గన్నె వెంకట్రావు, ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి డి.బాబురావు పాల్గొన్నారు.

ఉయ్యూరు: గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు ఉయ్యూరు గ్రంథాలయంలో పశుసంవర్ధకశాఖ ఏడీ ఎం రామశేఖర్ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి బి.రమణి, సిబ్బంది స్రవంతి, సోని పర్యవేక్షించారు.

కంకిపాడు: తెన్నేరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ కమిటీ ప్రతినిధులు సాయిలీల, భక్తవత్సలం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు నీతి పద్యాల పోటీలు నిర్వహించారు. పోటీలను గ్రంథాలయాధికారి సునీత పర్యవేక్షించారు. కంకిపాడు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. పాఠశాల విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలను గ్రంథాలయాధికారి సీహెచ్ రామకృష్ణ పర్యవేక్షించారు.

ఉంగుటూరు: పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సాంబశివరావు అన్నారు. జిల్లా శాఖా గ్రంథాలయాల్లో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఉంగుటూరు గ్రంథాలయాన్ని ఎంఈఓ సందర్శించి సభ్యత్వం తీసుకున్నారు. మానికొండ, ఆత్కూరు, తేలప్రోలు గ్రామాల్లోని గ్రంథాలయాల్లో వారోత్సవాలు నిర్వహించారు.

గన్నవరంరూరల్: విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది పుస్తకాలేనని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. పురుషోత్తపట్నం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. గొల్లనపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం జగదీశ్వరరావు, లైబ్రేరియన్ కె.కృపానందం, సచివాలయం కార్యదర్శి ఈశ్వర్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ముస్తాబాద శాఖా గ్రంథాలయంలో జరిగిన పుస్తక ప్రదర్శనలో జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్ ఇమాం, తెలుగు ఉపాధ్యాయుడు డి.గణపతిరావు పాల్గొన్నారు.



కంకిపాడులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



పెనమలూరు గ్రంథాలయంలో..



గన్నవరం పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న సర్పంచ్ సౌజన్య, కమిటీ సభ్యులు



పురుషోత్తపట్నంలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి



ఉంగుటూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

నున్నలో సహకార వారోత్సవాలు

నున్న(విజయవాడరూరల్): సహకార సొసైటీలు వ్యవసాయ పంటలను సాగు చేస్తున్న రైతులకు, వ్యవసాయ అనుబంధ వృత్తులపై జీవించే కుటుంబాలకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని నున్న ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోలారెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా బుధవారం నున్న సహకార పరపతి సంఘం వద్ద సహకార వారోత్సవాలను నిర్వహించారు. చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. విజయవాడ డివిజన్ సహకారశాఖ అధికారి కేసీ కుమారి, సంఘం సీఈఓ టి.రమేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.